## టిడిపి నాయకులు సూర్యనారాయణరెడ్డిని పరామర్శించిన మంత్రి

చిన్నమండెం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :

గాలివీడు మండలం పడమటికోన గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో బుధవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రరెడ్డి ఆయనను పరామర్శించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సూర్యనారాయణరెడ్డి పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవారని, ఆయన అనారోగ్యానికి గురి కావడం చాలా బాధాకరంగా ఉందన్నారు. సూర్యనారాయణరెడ్డి ఆరోగ్యం కోలుకోవాలని ఆకాంక్షించారు.




# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 26 సెప్టెంబర్ 2024


## సమ్మిళిత అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

రాయచోటి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:



స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రజాభిప్రాయంలో స్వచ్ఛందంగా పాల్గొని సమ్మిళిత అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి స్వర్ణాంధ్ర-2047, స్వచ్ఛతాహి సేవా, ఇది మంచి ప్రభుత్వం, సామాజిక పింఛన్ల పంపిణీ తదితర అంశాలపై సబ్ కలెక్టర్లు, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు, ఎంఈఓలు, సీఆర్పీలు, వెల్ఫేర్, ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు, డిగ్రీ, ఇంటర్ కళాశాలల ప్రిన్సిపల్స్, పాఠశాల హెచ్ఎంలతో కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స నిర్వహించి ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, సీపీఓ వెంకట పెద్దయ్య, డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ, డీఈవో శివప్రకాష్‌రెడ్డి, ఎల్‌డీఎం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంచెలంచెలుగా అభివృద్ధి కార్యక్రమాలు





కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అంచెలంచెలుగా అభివృద్ధి కార్యక్రమాలను సంతృప్తి స్థాయిలో పూర్తి చేయడం జరుగుతోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుధవారం కడప జిల్లా పరిషత్ ప్రాంగణంలో రూ.454.50లక్షల జడ్పీ నిధులతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆయన ప్రారంభించారు. మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జడ్పీచైర్‌పర్సన్ జేష్టా శారదా, కడప కమలాపురం ఎమ్మెల్యేలు మాధవిరెడ్డి, కృష్ణచైతన్యరెడ్డిలు హాజరయ్యారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు సీఎం ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో అన్ని రంగాల్లో జరిగిన అభివృద్ధిని విశ్వసనీయంగా ప్రజలకు తెలపడం జరుగుతోందన్నారు. డీఎస్సీ ఉద్యోగాల నోటిఫికేషన్ల మాట నిలుపుకున్న ప్రభుత్వమన్నారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో పురోభివృద్ధి వైపు నడిపించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి, ఎస్వీఎస్ఎస్ కన్‌స్ట్రక్షన్ శంకరయ్య, సుబ్రమణ్యం, స్థానిక నాయకులు, జిల్లా అధికారులు, జడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు కిలోల గంజాయి స్వాధీనం

### గంజాయి ముఠా అరెస్టు నాన్‌బెయిల్‌బుల్ కేసులు నమోదు - డిఎస్పి కొండయ్యనాయుడు



అరెస్టు చూపుతున్న దృశ్యం

కురబలకోట/మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

భారీ స్థాయిలో గంజాయి ముఠా పోలీసులకు పట్టుబడ్డారు. గంజాయిని వినియోగించడంతో పాటు సరఫరాచేస్తున్న 14మందిని బుధవారం కురబలకోట మండలం ముదివేడు పోలీసులు అరెస్టు చేశారు. మదనపల్లె రూరల్ పోలీస్‌స్టేషన్‌లో డిఎస్పి కొండయ్యానాయుడు నిందితుల అరెస్టును చూపారు. డిఎస్పి కథనం మేరకు కురబలకోట మండలం రైల్వే ఓవర్ బ్రిడ్జికింద కొందరు వ్యక్తులు గుంపులుగా ఉండడంతో ముదివేడు పోలీసులకు సమాచారం అందింది. అప్రమత్తమైన ముదివేడు ఎస్ఐ దిలీఫ్‌కుమార్ సిబ్బందితో అక్కడ ఉన్న గుంపుపై దాడిచేసి పట్టుకొన్నారు. వీరిలో ఒకరు పరారు కాగా 14మందిని పట్టుకోగా వారి వద్ద ఉన్న బ్యాగులను పరిశీలించగా రూ.60వేలు విలువ చేసే మూడు కిలోల గంజాయి ప్యాకెట్లు లభ్యమైనట్లు ఆయన తెలిపారు. వారిని విచారించగా కలకడ మండలం బంగారువాండ్లపల్లెకు చెందిన పఠాన్‌గణిసాబ్ వద్ద తాము గంజాయి తీసుకువచ్చినట్లు వెల్లడైంది. ప్రధాన ముద్దాయి పరారీకాగా మిగిలిన 14మంది మదనపల్లె, బి.కొత్తకోట, కురబలకోట, వాల్మీకిపురం మండలాలకు చెందిన వారుగా గుర్తించామన్నారు. పట్టుబడిన హరినాథ్(27), మేలుపొడి రమేష్(30), షేక్ సయ్యద్‌బాషా(26), ఎర్రబల్లి రవికిరణ్(22) శ్రీనాథ్(35), సురేష్(37) షాకీరుల్లా (23), పహాద్(25), అబ్దుల్‌రషీద్(26), సయ్యద్‌బాషా(25), కమాల్‌బాషా(49) ఖాదర్‌బాషా(70), మహబూబ్‌సాబ్(55), పఠాన్‌బాబాజిసుహేల్(40)లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. గతంలో మదనపల్లె మండలం కోళ్ళబైలు ప్రాతంలో 14మంది గంజాయి నిందితులను పట్టుకోగా వారు కూడా షేక్ గణిసాబ్ నుంచి గంజాయి తీసుకొన్నట్లు వెల్లడించారని ఆయన తెలిపారు. ప్రధాన ముద్దాయి గణిసాబ్‌ను అరెస్టుకు అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్లు తెలిపారు. యువత గంజాయికి దూరంగా ఉండాలని ఎవరైనా సాగు చేయడం, సరఫరా, వినియోగిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిఐలు రమేష్, కళా వెంకటరమణ, ఎస్ఐ దిలీఫ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలంతా శాంతియుతంగా జీవించడమే లక్ష్యం



ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా శాంతియుతంగా జీవించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పాత మార్కెట్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో కూటమి ప్రభుత్వ పాలన వంద రోజులు పూర్తి చేసుకున్న సంధర్భంగా చేసిన మేలును ప్రజలకు వివరించేందుకు ఏర్పాటుచేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ పాలనలో వైసీపీ నాయకుల ఆగడాలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడి మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అధికారం చేపట్టిన వంద రోజులలో కూటమి ప్రభుత్వం చేపట్టిన వంద రోజులలో కూటమి ప్రభుత్వం చెప్పిన హామీలను అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రధానంగా మూడు వేల నుండి వెయ్యి రూపాయలు పెంచి 4వేల రూపాయలు పింఛన్లు పంపిణీ చేశామన్నారు. అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామన్నారు. నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ ఇప్పటికే ప్రకటించామన్నారు. చేనేతలకు అండగా ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు శ్రీకారం చుట్టామన్నారు. అలాగే దీపావళి నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి ప్రారంభిస్తామన్నారు. ఇవే కాకుండా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని తూచా తప్పకుండా అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా నియోజకవర్గ పరిధిలో తాను పరిష్కరించేందుకు నిత్యం అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, ఈవి సుధాకర్ రెడ్డి, వీఎస్ ముక్తియార్, పగిడాల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీ అరాచకపాలనలో విసుగుచెందిన ప్రజలు



కొండాపురం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త ః

గత ఐదేళ్ల వైఎస్ఆర్‌సీపీ అరాచకపాలనలో రాష్ట్రంలోని ప్రజలు విసుగుచెందారని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రంలో భాగంగా కొండాపురం మండలంలో బుధవారం ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ వంద రోజుల కూటమి పాలనలో ప్రజలు అందుకున్న లబ్ధిపై నేరుగా లబ్ధిదారులతో మాట్లాడేందుకు సీఎం చంద్రబాబు ఇది మంచి ప్రభుత్వం పేరిట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ మండలంలో రోడ్ల నిర్మాణానికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి రోడ్ల నిర్మాణంతో పాటు విస్తరణ పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి పనులు చేపట్టి ఎన్నికల హామీలు నెరవేరుస్తామన్నారు. దేశచరిత్రలో ఏ రాష్ట్రంలో లేని మెజార్టీని కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చారన్నారు. వారి స్ఫూర్తితో సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి వేగంగా చేస్తూ 100రోజుల పాలనలోనే ప్రజల మన్ననలు పొందడం కూటమి ప్రభుత్వం ఘనత అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన కొన్ని రోజులకే పింఛన్లు పెంచి ఇంటింటికీ వెళ్లి అందిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ద్వారా 16437 టీచరు పోస్టులు భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. గండికోట ముంపువాసులకు త్వరలోనే న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, ఎంపీడీవో నాగప్రసాద్, ఆయా శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రిక విడుదల

### ఆర్యవైశ్య సభ పాలకవర్గ అధ్యక్షులు సూరిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా,

మైదుకూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:



మైదుకూరు ఉత్సవాలు ఆహ్వాన పత్రిక విడుదల సందర్భంగా ఆర్యవైశ్య సభ పాలకవర్గ అధ్యక్షులు సూరిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా మాట్లాడుతూ ఈ సంవత్సరం దసరా ఉత్సవాలు ఘనంగా జరపాలని ఆర్యవైశ్య పాలకవర్గం కమిటీ తీర్మానం చేయడం జరిగింది. మైదుకూరు ఆర్యవైశ్యులు, పట్టణ ప్రజలు తదితరులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని అమ్మవారి ఆశీస్సులు అందదండతో ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా అక్టోబర్ 03/10/2024 తేదీ గురువారం నుండి 13/10/2024 తేదీ ఆదివారం వరకు జరుగును చివరి రోజున వసంత సేవ తదితర కార్యక్రమాలతో దసరా ఉత్సవాలు ముగుస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యేల్చూరి వెంకట నరసింహారావు(ఉపాధ్యక్షులు) దరిశ వరహాలు గారి సునీల్ కుమార్(ప్రధాన కార్యదర్శి), కటకం వెంకటసుబ్బయ్య(కోశాధికారి), కోట సంజీవ్ కుమార్, మల్లిపెద్దు హరనాథ్, ఇమ్మిడి శెట్టి సతీష్ బాబు, జొన్నలగడ్డ శ్రీరాములు, పబ్బతి వేణుగోపాల్, శికాకొల్లు గోపాలకృష్ణ, గుండా ఆనందకుమార్, యల్లనూరు శివ చక్రవర్తి, పేరూరు రామాంజనేయులు, నాగేళ్ల శేషుబాబు, అయ్యప్ప శెట్టి సురేంద్ర, మాలేపాటి మహేష్ బాబు, దరిశ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాదృక్పదం చాటుకున్న విద్యుత్‌శాఖ సిబ్బంది

బద్వేలు అర్బన్ , సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త):

సేవాధృక్పదాన్ని చాటుకున్న కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సంఘంప్రతి ఏటా ఈ సామాజిక సంఘం ఆధ్వర్యంలో అనేక మంది పేదలను అక్కున చేర్చుకుని వారికి అవసరమైన వసతులను కల్పించి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. వాటిలో భాగంగా బుధవారం పట్టణంలోని షాలోమ్ అనాథాశ్రమంలోని చిన్నారులకు కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం సహకారంతో సుమారు రూ.30వేలు విలువ చేసే స్కూల్ యూనిఫామ్‌ను 22 మంది అనాథ పిల్లలకు కడపజిల్లా విద్యుత్ శాఖ సూపరింటెడెంట్ ఇంజనీర్ రమణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరాయంగా ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలందించడంలో తమ విద్యుత్ సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అయితే అనేక ఒత్తిళ్లలో విధులు నిర్వహిస్తూ సామాజిక సేవల్లో కూడా విద్యుత్‌శాఖ సంఘం అనేకమందికి చేయూతనివ్వడంలో ముందుకు రావడం విద్యుత్ శాఖకే గర్వకారణమన్నారు. కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ ప్రజలలో మంచి గుర్తింపు పొందడం జరిగిందన్నారు. విద్యుత్ ఉద్యోగులు ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమని వారు పలువురిని అభినందించారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్ స్ట్రక్షన్ మరియు సామాజిక సేవా సమితి అధ్యక్షులు నాగరాజు, సేవా సంఘం జనరల్ సెక్రటరీ ఎం.వి.చలపతి, మైదుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరణికృష్ణ, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిచంద్రశేఖర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిశేఖర్‌తో పాటు బద్వేలు విద్యుత్‌శాఖ ఏఈలు చిన్నయ్య, రూరల్ ఏఈ శివకుమార్‌లతో పాటు పలువురు మాట్లాడుతూ ప్రజలకు అనునిత్యం విద్యుత్ అంతరాయం లేకుండా మెరుగైన సేవలందించడమే కాకుండా అనేక రకాలుగా కష్టాలలో ఇబ ందులు పడుతున్న నిరుపేదలకు , ఆసరా కోల్పోయిన పిల్లలకు, వృద్ధులకు చేయూత నివ్వడంలో విద్యుత్ ఉద్యోగుల సామాజిక సంఘం అనేక సంవత్సరాలుగా చేయూత నివ్వడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆసరా కోల్పోయిన పిల్లలను ప్రేమగా పలకరించి ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకురాలు దేవసుధను ఎస్ఈతో పాటు పలువురు విద్యుత్ ఉద్యోగులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఇది మంచి ప్రభుత్వం-ప్రజలు మెచ్చిన ప్రభుత్వం

ముద్దనూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలం, దేనేపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు తెలుగు దేశం ఇంచార్జ్ భూపేష్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నాడు బిజెపి ఎంపీటీసీ వెంకట సుబ్బయ్య కూటమి నేత పురుషోత్తం నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ గ్రామస్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొండూరు శివశంకర్ రెడ్డి, నాగేంద్ర యాదవ్, శ్రీనివాస్ యాదవ్, వీరాంజనయ రెడ్డి, పెద్దరామసుబ్బయ్య, స్కూల్ కమిటీ చైర్మెన్ ప్రసాద్ రాజా, నాయుడు, మాధవనాయుడు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమానికి విశేష స్పందన

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:



ప్రతి రైతు పంట నమోదు కార్యక్రమాన్ని తూచా తప్పకుండా పాటించాలని ఏవో మల్లిక సూచించారు. బుధవారం మండల పరిధిలోని బాలిరెడ్డిగారిపల్లి, వై.కోట తదితర పంచాయతీలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వాటి సాగు గురించి ఎరువులు వాడకం తదితర విషయాలను రైతులకు తెలిపారు. వివిధ రకాల సబ్సిడీ విత్తనాలు అగ్రికల్చర్ ద్వారా హార్టికల్చర్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, హార్టికల్చర్ అధికారులు భాస్కర్‌రావు, రామయ్య, బుల్లయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ టూరిజం హబ్బుగా గూండాల కోన

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

ఏపీ టూరిజం హబ్బుగా గుండాలకోనను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. రూ.2కోట్లతో రవాణా సౌకర్యం ఏర్పాటు చేసి అక్కడ ఫారెస్టు అధికారులతో సంప్రదింపులు జరిపి రోడ్డు మార్గాలను శుభముఖం చేసి అన్ని విదాలా అభివృద్ధి చేసేందుకు నడుం బిగించింది. అంతేకాకుండా సీఎం నారా చంద్రబాబునాయుడు మరియు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతో ఏపీ టూరిజం అభివృద్ధి దశగా గుండాల కోనను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి పర్యాటకులకు ఎంతో ఆహ్లాదకరంగా ఉండేందుకు సన్నాహాలు పూర్తి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది ఈశ్వరుడు ఇచ్చిన బహుమతిని వైకోట ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ పుణ్యక్షేత్రం దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని మట్లిరాజుల కాలం నుంచి శ్రీకృష్ణదేవరాయల కాలం నుంచి కలియుగ దైవం వెంకటేశ్వరుడు భక్తుడు అన్నమయ్య అచ్యుతరాయులు ఎంతో మంది ఇక్కడ స్నానాలు ఆచరించి గుండాలేశ్వరుడు దర్శించుకొని వెళ్లినట్లు ప్రతీక. గుండాలేశ్వరుడికి రోడ్డు మార్గం ఏర్పాటు చేయడం ఎంతో మంచిదని కూటమి నాయకులు ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తాతంశెట్టి నాగేంద్రలు గుండాలకోన అభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## భూసార పరీక్షలతో అధిక దిగుబడులు పొందవచ్చు

రామాపురం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:



పంట సాగు ముందు భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల ఆ భూమి ఏ పంటకు అనుకూలంగా ఉన్నది ముందే తెలుసుకొని పంట సాగడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చునని అన్నమయ్య జిల్లా వ్యవసాయాధికారి చంద్ర నాయక్ అన్నారు. మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా నల్లగుట్టపల్లి సరస్వతి పల్లె గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయాధికారి నాగమణి ఆధ్వర్యంలో 2వ రోజు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వేరుశనగ పంటలో విత్తన శుద్ధి చేయించడం వల్ల నేల నుంచి సక్రమించే తెగుళ్లను నివారించుకోవచ్చున్నారు. కూరగాయల సాగులో యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. పశువైద్యాధికారి మాట్లాడుతూ పశువులకు గొర్రెలకు మేకలకు సీజన్‌లో వచ్చే వ్యాధుల గురించి పశువైద్యాధికారి రైతులకు తెలిపారు. కార్యక్రమంలో ఏవో నాగమణి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువుల ద్వారా అధిక దిగుబడులు

దువ్వూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

రైతులు తమ పంటలకు సేంద్రియ ఎరువుల వినియోగంతో అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కృష్ణంపల్లె, బయనపల్లె గ్రామ పొలాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన సేంద్రియ ఎరువుల తయారీ విధానాన్ని పరిశీలించారు. సేంద్రియ ఎరువుల ద్వారా వచ్చిన పంట దిగుబడులు ఎటువంటి రసాయనిక చర్యలు ఉండవని, వీటిని వినియోగించడంతో ప్రజల ఆరోగ్యం కూడ బాగా ఉంటుందని అన్నారు. ఈ విధంగా పండిన పంటల కు అధిక ధర కూడ లభిస్తుందన్నారు. అనంతరం గ్రామాల్లో సాగు చేసిన వరి, పసుపు, జొన్న పంటలను పరిశీలించి రైతులకు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, వీఏఓలు పాల్గొన్నారు.






## ప్రమాదపు అంచున పెద్ద పెద్ద గృహ నిర్మాణాలు

రైల్వేకోడూరు అర్బన్,సెప్టంబర్ 25,ప్రభాతవవార్త :



ప్రభుత్వ శాఖల అధికారుల అండ అక్రమార్కులకు నిండుగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో కోట్ల విలుల చేసే ప్రభుత్వ ఆస్తులను వంకలు, వాగులు సైతం వదలకుండా ఆక్రమించి కబ్జా చేసి దందా చేస్తున్నారు. ఈ ప్రదేశాలు ప్రమాదకరమైన భఫర్ జోన్‌లలో ఉన్నాయి. సాధారణంగా తాత్కాలికంగా ఉండేందుకే ప్రజలు బయభ్రాంతుల వుతారు. అలాంటి ప్రదేశంలో అక్రమార్కులు కబ్జా చేసి కోట్ల విలువకు విక్రయింయినట్లు తెలుస్తోంది. రైల్వే కోడూరు పట్టణం చుట్టూ ఉండే గుంజన నది వర్షాకాల సమయంలో ప్రవహిస్తే కోడూరు ప్రాంత వవాసులే భీతిల్లి పోతారు. అలాంటి పరిస్థితులున్న గుంజన నది ఒడ్డునే ఇరిగేషన్ శాఖ అధికారుల ఆధీనంలో ఉన్న ఏటి పరంబోకు స్థలాలను కబ్జా చేసి అక్రమార్కులు కోట్లకు విక్రయించినట్లు తెలుస్తోంది ఒకవైపు ప్రభుత్వ ఆస్థి అయితే మరో వైపు ప్రమాదపు అంచున నిర్మాణాలు సాగడం వీటికన్నిటినీ కాపాడాల్సిన సంబంధిత శాఖల అధికారులు ఏకంగా పట్టాలిచ్చి అక్రమార్కుల కు సహకరించి పర్సంటేజిలు దండుకుంటూ కోట్ల ఆస్థిని దోచుకోవడంలో వీరికి వీరే సాటి ఈ విషయమై సంబంధిత ఇరిగేషన్ శాఖాధికారులను వివరణ కోరగా ఇరిగేషన్ స్థలాలని తెలిసి కూడా రెవెన్యూ వారు పట్టాలిచ్చారని తెలిపారు.

## సివిల్‌సప్లై హమాలీలకు కూలి రేట్లు పెంచాలి

మదనపల్లె, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :



నిరసన తెలుపుతున్న దృశ్యం

సివిల్‌సప్లై హమాలీలకు కూలిరేట్లు పెంచి అరియర్స్‌తో కలసి జీఓ విడుదల చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, పట్టణ కార్యదర్శి తిరుమలలు డిమాండ్ చేశారు. సివిల్‌సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు బుధవారం మదనపల్లె సివిల్‌సైప్లై పాయింట్ వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూలి రేట్లు అగ్రిమెంటులో పెంపుదలపై 9నెలలు కావస్తున్నా ఎటువంటి జీఓ విడుదల చేయకుండా సివిల్‌సైప్లయర్స్ యాజమాన్యం, ప్రభుత్వం కాలయాపన చేస్తొందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ మూడురోజులు పాటు ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్‌సప్లూయిర్ హామాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు నరసింహులు, అయూబ్, విజయకుమార్, విరాంజనేయులు, మహమ్మద్‌రఫి, మస్తాన్, ముభారక్, జగదీష్, దిలీప్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరిట్‌స్కాలర్ షిప్‌లు

కురబలకోట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



స్కాలర్‌షిప్‌లను అందుకొంటున్న దృశ్యం

మిట్స్ కళాశాలకు చెందిన బిటెక్ విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. కేంద్ర సాయిద పోలీస్ బలగాలు, అస్సాం రైఫిల్స్ కోసం పిఎం స్కాలర్ షిప్ స్కీమ్ కింద విద్యార్థులు సందీప్, వడ్డితేజదీఫ్, శివకుమార్, గౌడ, లక్ష్మన్, గాయత్రి, వసుందరలకు ఈ స్కాటర్‌షిప్‌లు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. ఒకొక్కరికి రూ.30వేలు చొప్పున మరి ఇద్దరికి రూ.12 వేల చొప్పున అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎన్.వి జయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

## దొంగతనాల నివారణకు చర్యలు చేపట్టిన పోలీసులు

పులివెందుల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త ః



పులివెందుల పట్టణంలో వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ ఆదేశాల మేరకు పోలీసులు నివారణ చర్యలు చేపట్టారు. ఇతర రాష్ట్రాల నుండి పులివెందులకు పనుల కోసం వచ్చిన పశ్చిమబెంగాల్‌కు చెందిన 10మందిని, ఛత్తీస్‌గడ్‌కు చెందిన 21 మంది, మధ్యప్రదేశ్‌కు చెందిన 25మంది, ఉత్తరప్రదేశ్, ఒడిస్సాలకు చెందిన 5మందితో సహ మొత్తం 64మందిని బుధవారం స్టేషన్‌కు పిలిపించి అర్బన్ ఇన్‌స్పెక్టరు, ఇన్‌స్పెక్టర్లు వారికి కౌన్సెలింగ్ ఇచ్చి వారి వివరాలు, వేలిముద్రలను నమోదు చేశారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అనుమానంగా కనిపిస్తే మాకు తెలియజేయాలని సూచించారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

వేంపల్లె, సెప్టెంబరు 25, ప్రభాతవార్త ః

వేంపల్లెలోని పాతగండిరోడ్డులో ఉన్న మదర్‌థెరిస్సా ఛారిటబుల్ ట్రస్టు వృద్ధాశ్రమంలో దేవస్థాన మాజీ ఛైర్మన్ ఎద్దుల కొండ్రాయుడు అన్నదానం చేశారు. తన కుమారుడు ఎద్దుల కొండ్రాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్జీఎఫ్ పోటీల్లో జిల్లాస్థాయికి ఎంపికైన స్వామి వివేకానంద విద్యార్థులు

వేంపల్లె, సెప్టెంబరు 25, ప్రభాతవార్త ః



పులివెందులలో జరిగిన నియోజకవర్గ స్థాయి స్కూల్‌గేమ్ ఫెడరేషన్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి వివిధ విభాగాలలో తమ విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు స్వామి వివేకానంద ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ సి.ఎస్.రామాంజనేయరెడ్డి తెలిపారు. అండర్ 17 విభాగంలో యోగా పోటీల్లో ఎం.మణికంఠారెడ్డి, జూనియర్ విభాగంలో ఎం.ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలు ఎంపికయ్యారు. ఖోఖో పోటీల నుండి ఎం.అంజన్‌కుమార్‌రెడ్డి, బి.బాబురెడ్డిలు ఎంపికయ్యారు. అండర్14 విభాగం నుండి ఎం.దేవేంద్రారెడ్డి, కె.హరీశ్వర్‌రెడ్డిలు ఖోఖో పోటీల్లో, ఎం.ప్రశాంత్‌రెడ్డి, కబడ్డీ విభాగంలో, బి.శ్రీహరి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనపరిచి జిల్లాస్థాయి జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఇటీవల వేంపల్లె జిల్లాపరిషత్ బాలుర పాఠశాల మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో బాలికల విభాగంలో ప్రమీల, సాహిత్య, బాలుర విభాగంలో జగదీశ్వర్‌రెడ్డి, వెంకటాద్రిలు పాల్గొని విజయం సాధించారన్నారు. ఈ విజయం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రశంసించారు. విజయానికి కారకులైన పద్మజ, అమర్‌లను ఆయన అభినందించారు.

## అన్నక్యాంటిన్‌ను పరిశీలించిన మున్సిపల్ కమీషనరు

పులివెందుల రూరల్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త ః



పులివెందులలోని అన్నక్యాంటిన్‌ను బుధవారం మున్సిపల్ కమీషనరు రాముడు పరిశీలించారు. అక్కడికి వచ్చే ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే పరిశుభ్రత చర్యలు పాటించాలని తెలిపారు. పులివెందుల ఆర్డీవో వెంకటేశ్వర్లు బుధవారం నగరిగుట్టలో నిర్వహించిన స్వచ్చతహీ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. పచ్చదనం, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు వివరించారు. స్వచ్ఛ పులివెందులకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## మాతా శిశువులకు పౌష్టికాహారమే అమృతం

తంబళ్లపల్లె, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని మాతా శిశువులకు పౌష్టికాహారమే అమృత ప్రాయమని నాగవేణి తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేంద్రనాథ్ పౌష్టికాహార మాసోత్సవాలు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి పాలు శ్రేయష్కరమని దీంతో పాటు పిల్లలకు పౌష్టికాహార లోపం లేకుండా పోషకాలు అందివ్వాలన్నారు. గర్భవతులు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారంతో పాటు కోడిగుడ్లు, ఆకు కూరలు, కాయగూరలు తీసుకోవాలన్నారు. పిల్లల్లో రక్తహీనత లోపించకుండా పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలన్నారు. టీడీపీ మండల నాయకురాలు శిద్దమ్మ మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం మాతా శిశు సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ దిలీప్‌కుమార్ నాయక్, ఏవో ఆనంద్‌కుమార్,ర మండల సమైక్య అధ్యక్షురాలు రామలక్ష్మమ్మ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ 104వ జన్మదిన వేడుకలు

లక్కిరెడ్డిపల్లె,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త:

బీజేపీ వ్యవస్థాపకుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 104వ జన్మదిన వేడుకలు బుధవారం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు చైర్మన్ విజయమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు ముందుగా దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు జై చంద్ర నాయుడు కోర్లకుంట కృష్ణయ్య లు మాట్లాడుతూ దీన్ దయాల్ సాదాసీదా జీవితాన్ని అనుభవించారని ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు అలాంటి మహా నేత ను ఆదర్శంగా తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఆయన జీవిత చరిత్రను తెలియజేస్తూ అంత్యోదయ సిద్దాంతాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రాజంపేట పార్లమెంటు డాక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్ హరిపుల్లా,రామచంద్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు ప్రసాదంలో కల్తీ దారులను కఠినంగా శిక్షించాలి

మైదుకూరు,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త:



మైదుకూరు హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మాధవ రాయ స్వామి దేవస్థానం నుండి హిందూ బంధువులు మహిళలు పెద్ద సంఖ్యలో భారీ ర్యాలీతో మైదుకూరు శ్రీ కృష్ణ దేవరాయలు సర్కిల్లో మానవహారంగా ఏర్పడి తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీదారులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు విరజానంద స్వామీజి మీడియాతో మాట్లాడుతూ తిరుమల తిరుపతి ఆరాధ్య దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామీ ఆశీర్వాదం కోసం నిత్యం వెళ్తుంటారు. జీవితంలో ఒక్కసారి అయినా శ్రీనివాసుని దర్శించుకుని హిందూ ఉండరు..అంటే అతిశయోక్తి కాదు. లడ్డులో కల్తీ జరిగింది అనేటువంటి వార్తలను హిందూ మనోభావాలను బాధపెట్టాయి హృదయాలను కలిచి వేశాయి శ్రీనివాసుని లడ్డులో కల్తీ పై విచారణ జరిపి కఠినంగా శిక్షించాలి. ర్యాలీ మాధవరాయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమై శ్రీ కృష్ణదేవరాయల మీదుగా పోరుమామిళ్ల రోడ్డులోని తాహసిల్దార్ కార్యాలయం వరకు హిందూ బంధువులు భారీ సంఖ్యలో పాల్గొని ఓ హిందువు మేలుకో జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు హిందూ బంధువులందరూ పాల్గొన్నారు.

## నూతన కమిటీల నిర్మాణం

జమ్మలమడుగు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

మహా జననేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై.చిన్నయ్య ఆధ్వర్యంలో జమ్మలమడుగు మండలం కన్నెలూరు, ఉప్పలపాడు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు మాదిగ, ఎంఈఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు బాల ఓబయ్య, ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు చంద్రకుమార్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబరు 56ను రద్దు చేయాలి

జమ్మలమడుగు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:



ఎంఎస్‌ఎంఈ టెక్నాలజీ సెంటర్‌ను కొప్పర్తి పారిశ్రామిక కేంద్రం నుంచి తరలిస్తూ తెచ్చిన జీవో 56ను రద్దు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. భూములు సమృద్ధిగా మానవ వనరులు కలిగిన రాయలసీమను విస్మరిస్తే భవిష్యత్తులో తెలంగాణ తరహా ఉద్యమానికి ఊపిరి పోసినట్లేనని రాష్ట్ర విభజనలో ఏర్పాటైన శివరామకృష్ణయ్య కమిటీ హెచ్చరించిందన్నారు. జీవో నెంబరు 56 ఉపసంహరించుకొని ఎంఎస్‌ఎంఈటీ తరలింపును ఆపాలని లేని పక్షంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## మండలంలో పొలం పిలుస్తోంది

పెండ్లిమర్రి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:



మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని మన ఇళ్లు, వీధి, మన పల్లె అనుకొని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని పరిశుభ్రంగా ఉంచుకుంటే దేశం అంతా ఆరోగ్యంగా ఉంటుందని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని రంపతాడు గ్రామ పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. చెట్లను నాటి చెట్లను రక్షిస్తేనే మనకు భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పెండ్లిమర్రి మండల ప్రభుత్వ అధికారులు, తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మంచి ప్రభుత్వానికి మంచి రోజులు -సాయి వికాస్ రెడ్డి

రైల్వేకోడూరు,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త:



రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు మంచి ప్రభుత్వానికి మంచి రోజులుగా పనిచేస్తున్నారని రైల్వేకోడూరు రాష్ట్ర తెలుగు యువత నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం కోసం నిరంతరం పరితపించే నాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఇటీవల ప్రజల్లోకి తీసుకెళుతున్న మంచి ప్రభుత్వం రోజులు కార్యక్రమాన్ని ఐదు మండలాలలో చక్కటి ప్రజాదరణ లభిస్తుందని ఆయన అన్నారు. ఐదు సంవత్సరాలల్లో ఐదు మండలాలను అభివృద్ధి ఆయుధంగా పనిచేసే ప్రజా మద్దతు పొందుతామని వికాస్ రెడ్డి అన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

తంబళ్లపల్లె, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రంలో బుధవారం టీడీపీ నాయకులు నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఉదయం మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడు రామాంజులు ఆధ్వర్యంలో సిద్దాంరెడ్డిగారిపల్లి క్రాస్ రోడ్డు, కృష్ణానగర్, మెయిన్ బజార్, పెద్దమండెం రోడ్డులో ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు అతికించారు. వంద రోజుల పాలనలో చంద్రబాబు పరిపాలన ప్రజా రంజకంగా ఉన్నట్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రామచంద్ర, బాలకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, గోపిదిన్నె యువనేత భాస్కర్, గంగులరెడ్డి, సినిమా రెడ్డప్ప, నరేంద్ర నాయుడు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ అమలులో చంద్రబాబు సూపర్ ప్లాప్

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:



చంద్రబాబు పాలనలో రాష్ట్రం పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లయిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం సూపర్ సిక్స్ అమలులో చంద్రబాబు సూపర్ ప్లాప్ అయ్యారని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలారెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కడప కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు గరిటలతో శబ్దం చేస్తూ థాలీ భజావో కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పాలనలో అపఖ్రులు ఫుల్, అభివృద్ధి నిల్ సంక్షోభంలో సంక్షేమం అన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని లేకపోతే జగన్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అప్జల్‌ఖాన్, మహ్మద్ అలీఖాన్, బండి సుమంత్‌కుమార్, బండి జకరయ్య, సయ్యద్ సలావుద్దీన్, మధురెడ్డి, ధృవకుమార్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత అవసరం

గోపవరం, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త):

మండలంలోని పెద్ద గోపవరం గ్రామంలో బుధవారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రెవెన్యూ, సచివాలయ సిబ్బంది ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సరిగా లేనందునే అనేకమంది తీవ్ర ఇబ్బందులు పడతున్నారని కావున ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువు సిబ్బంది పాల్గొన్నారు.




## పౌష్టికాహార పథకాలను సద్వినియోగం చేసుకోండి

పీలేరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్తః



తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలంటే ప్రభుత్వ పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తల్లి బిడ్డకు రక్తహీనత, పౌష్టికాహార లోపాన్ని అరికట్టాలనే లక్ష్యంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు పరిచే పౌష్టికాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ రాజమ్మ తెలిపారు. బుధవారం మండలంలోని కోటపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. చౌకగా లభించే ఆకుకూరలు ఆహారంగా తీసుకుంటే పౌష్టికాహార లోపం, రోగనిరోధక శక్తిని పెంపొందించుకో వచ్చని ఆమె తెలిపారు. పిల్లల్ని అంగన్‌వాడీ కేంద్రాలకు పంపి చదివించుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా గర్బిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. పర్యవేక్షకులు అక్కాయమ్మ, ఆరోగ్య సిబ్బంది అంగన్‌వాడీ కార్యకర్తలు జ్యోతిలత, గర్బిణీస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సమాచారం ఇవ్వకుండా దళితుల ఇళ్లు కూల్చడం తగదు

కేవి.పల్లె, సెప్టెంబరు 25 (ప్రభాతవార్త)ః



మండలంలోని గర్నిమిట్ట గ్రామ పంచాయతీ మల్లవరపు వాండ్లపల్లె వద్ద సర్వే నెంబరు 1012, 1021లలో దళితులు చదును చేసుకుని ఇళ్లు కట్టుకుంటున్న ఇళ్లను కూల్చిన ప్రదేశాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాల్లో దళితులను వాడుకోవద్దన్నారు. ఇక్కడ స్థలం చదును చేసుకుని పునాదులు వేయడానికి గోడలు కట్టడానికి దళితులు చిన్న మొత్తంలోఉన్న బంగారును సైతం పాడి ఆవులను సైతం అమ్ముకుని మాకు రోడ్డు పక్కన ఇల్లు వస్తుంది. మేము గుడిసెల్లో ఉన్న మాబిడ్డలకు మంచి ఇల్లు ఉంటుందని నమ్మి అప్పుడు అధికారులు ఇక్కడ కట్టుకోవచ్చు మాకు ఎటువంటి ఇబ్బంది లేదు అని వారే కరెంటు వేయడం, తాగునీటి బోరు వేయడం వల్ల దళిత కుటుంబాలు ఆత్మవిశ్వాసంతో ఇక్కడ కట్టుకోవడం జరిగిందన్నారు. ఇంత జరుగుతున్న అప్పుడు ఏ అధికారులైతే ఉన్నారో వారే ఇప్పుడు వీళ్ల ఇళ్లు కూల్చివేయడంలో ముందున్నారన్నారు. కనీసం ముందస్తు సమాచారం ఇవ్వకుండా దళితులు కాళ్ళవేళ్ల పడిన వినకుండా ఇళ్లను కూల్చేయడం దారుణమన్నారు. వెంటనే నష్టపోయిన దళిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి పునరావాసం కింద ప్రభుత్వమే అర్హత ఉన్న వాల్లందరికి ఇళ్లు నిర్మించాలని దళితులు మోసపోవడానికి కీలక పాత్ర వహించిన రెవెన్యూ అధికారులు అప్పుడు పనిచేసిన తహశీల్దారుపైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండు చేశారు.

## క్షణికావేశంలో చేసే తప్పులు మన భవిష్యత్తుకే ప్రమాదం

పీలేరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్తః



హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల అవగామన లేమితో క్షణికావేశలో చేసే పొరబాటు మన భవిష్యత్తుకే ప్రమాదమని హెచ్ఎం పార్వతమ్మ, కోర్ సంస్థ అవుట్‌రీచ్ వర్కరు రాజమ్మ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ యూనిట్, కోర్ వలంటరీ ఆర్గనైజేషన్ సహకారంతో బుధవారం పీలేరు మండలం రేగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మీకు తెలుసా ,, అనే పేరుతో హెచ్ఐవి, ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించింది. హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష చూపవద్దని వారు ప్రశాంతంగా జీవించడానికి సహకరించాలని తెలియజేశారు. హెచ్ఐవి అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి. దీనికి మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమని తెలియజేశారు. క్షయ వ్యాధి చికిత్స ఎంపిక ప్రాముఖ్యత, హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణలో కండోమ్ పోషించే కీలకపాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు స్వర్ణలత, ఉపాధ్యాయులతో పాటు కోర్ స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది రాజమ్మ, షర్మిల, రెడ్డిరాణి పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలీలకు కూలి రేట్లు పెంచాలి

రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:



సివిల్ సప్లై హమాలీలకు కూలి రేట్లు పెంపుదల చేసి, ఎరియర్స్‌తో కలిసి జీవో విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్మెస్ రాయుడు, ఏఐటీయూసీ రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్, ఏఐటీయూసీ నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. సివిల్ సప్లై సమితి పిలుపు మేరకు బుధవారం రాజంపేట సివిల్ సప్లై స్టాక్ పాయింట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 01-01-2024 నుంచి కొత్త కూలీ రేట్లను పెంచి అమలు చేయాల్సిన సివిల్ సప్లయిస్ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం 9 నెలల కావస్తున్న ఎటువంటి జీవోను విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. అన్నమయ్య జిల్లాలో ప్రతి నెల జీతాలు చెల్లించడంలో జిల్లా స్థాయి అధికారులు అలసత్వం కారణంగా మొదటి వారంలో జీతాలు అందడం లేదని ఆరోపించారు. రూట్ ఆప్టిమేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు సూర్య, రాఘవేంద్ర, ప్రసాద్, కోదండరాముడు, వెంకటేష్, ఈశ్వరయ్య, విజయ్, శ్రీను, వీరన్న, గంగయ్య, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు

రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

బీజేపి వ్యవస్థాపకులు, ఏకాత్మ మానవతవాద సిద్ధాంతకర్త, అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యా జయంతి బుధవారం రాజంపేటలో ఘనంగా నిర్వహించారు. రాజంపేట పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది. అలాగే రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో దీనదయాల్ చిత్రపటానికి పోతుగుంట రమేష్ నాయుడు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరేంద్ర రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, జిల్లా కార్యదర్శి నరేంద్ర రాజు, మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ ఆహ్మద్, మహిళ మోర్చా అధ్యక్షురాలు సునీత, నారాయణ వర్మ, బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.పాపయ్య, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి పట్టణ కార్యదర్శి వివి రమణ, బిజెపి నాయకులు పెనిగలపాటి సుబ్రహ్మణం నాయుడు, బిజెపి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, అసెంబ్లీ కో కన్వీనర్ డాక్టర్ రామ్ ప్రసాద్, తోట రామయ్య, టౌన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, పెనగలూరు మండల అధ్యక్షుడు రెడ్డి కృష్ణ రాయల్ తదితరులు పాల్గొన్నారు. బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.పాపయ్య, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

పుల్లంపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రెడ్డిపల్లె గ్రామ పంచాయతీ అరుంధతి వాడకి చెందిన గన్నేరు సుబ్బరాయుడు కుమారుడు వెంకటేష్ మంగళవారం రాత్రి రామక్కపల్లి సమీపంలో పుల్లంపేట నుండి రెడ్డిపల్లికి వెళుతుండగా ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహణం ఢీ కొనడంతో రోడ్డు ప్రమాదం జరిగి మృతి చెందాడు. దీంతో రెడ్డి పల్లి మాజీ సర్పంచ్ రొంపిచర్ల మురళీ మృతుని కుటుంబానికి సుమారు 20వేల రూపాయలు నగదును అందజేశారు. వెంకటేష్ మృతి చెందడంతో రెడ్డిపల్లి అరుంధతి వాడలో విషాధఛాయలు అలుముకున్నాయి.

## పలువురు సిబ్బంది బదిలీ

దువ్వూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న నాగేంద్ర బాబును మైదుకూరు మండల పరిషత్ కార్యాలయానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో దువ్వూరు గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి అయిన గోసుల వీరారెడ్డిని పదోన్నతిపై పరిపాలనాధికారిగా నియమించారు. ఆయన బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అలాగే స్థానిక మండల తహసీల్దార్ మధుర వాణిని బద్వేల్ ఆర్డీఓ కార్యాలయానికి ఏవోగా బదిలీ చేశారు. ఆమె స్థానంలో దువ్వూరు తహసీల్దార్‌గా బద్వేల్ ఆర్డీఓ కార్యాలయంలో పనిచేస్తున్న అక్బర్ బాషాను నియమించారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

దువ్వూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన ప్రజలు, దుకాణాదారులు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం దువ్వూరులో పోలీస్ సిబ్బందిచే పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల వద్ద రోడ్లపై ద్విచక్ర వాహణాలు, కార్లు ఉంచడం నేరం అని అందువల్ల రోడ్డు ప్రక్కన బండ్లు పెట్టుకోవాలని సూచించారు. అలా చేయకపోతే చట్టప్రకారం కేసు నమోదు చేసి జరిమాని విధిస్తామన్నారు. తోపుడు బండ్లు, చిన్న చిన్న వ్యాపారస్థులు ట్రాఫీక్‌కు ఇబ్బందులు కలగకుండా నడుచుకోవాలని సూచించారు. ఎక్కువగా మోటార్ సైకిల్లు రోడ్లపై అడ్డదిడ్డంగా ఉంచతున్నారని ఇక ముందు అలా ఉంచితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే డ్రైవర్లకు, ప్రజలకు ట్రాఫీక్‌పై అవగాహణ కల్పించారు.



NAME CORRECTION

● I Singanamalla Ravi Rajesh s/o S Rammurthy, D.No 39-515-2, Y.S. Nagar, Chinnachowk, Kadapa City, Post YSR Dist. A.P., My wife's name correction done and her name is Medam Manjula Devi.

## పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

మదనపల్లె, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బుధవారం పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిజెపి పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో పండిత్ దీన్‌దయాల్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ అంత్యోదయకు, పేదల సేవకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యత బిజెపి పార్టీకి ప్రేరణ ఇస్తూనే ఉంటుందన్నారు. ఒక అసాధారణమైనటువంటి ఆలోచన పరిణిగా ఓ మేదావిగా ఆయనను స్మరించుకోవడం జరిగిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల క్రిష్ణమూర్తి, కోసూరి భవాని, పూలనాగరాజు, భువనేశ్వరిసత్య, వెంకటేశ్వర్‌రావు, సంతోష్, గణపతి వెంకటేష్, శ్రీకాంత్ గోకుల్, దివాకర్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

## సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలకు మోసం

కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్

మదనపల్లె, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

సూపర్‌సిక్స్ పథకాల మ్యానిఫెస్టుతో ప్రజలను తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్ తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని నిద్రలేపడానికి థాళిభజావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డిసాహెబ్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల మ్యానిఫెస్టుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పథకాలు, వాగ్దానాలను మరిచిపోయి నిద్రావస్థలో ఉన్న ప్రభుత్వాన్ని లేపడానికే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏపిసిసి అధ్యక్షురాలు వైఎస్. షర్మిలరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ షేక్ అల్లాభకస్, నాయకులు చెన్నక్రిష్ణ, ధర్బార్, అమీర్, ఖాదర్‌ఖాన్, శాంతయ్య, గోషాలదేవి తదితరులు పాల్గొన్నారు.





నిరసన తెలుపుతున్న దృశ్యం

## పొలం పిలుస్తుంది పై రైతులకు అవగాహన

రైల్వేకోడూరు,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త:

పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు చక్కటి అవగాహన కల్పిస్తున్నట్లు రైల్వేకోడూరు మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తెలిపారు. బుధవారం రైల్వేకోడూరు మండలంలోని విపిఆర్ కండ్రిక గంగరాజు పోడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించామని తద్వారా ఎక్కువ లాభాలు వస్తే పంటలపై రైతులను ఉత్తేజపరుస్తున్నామని ప్రతి రైతు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పంటలకు వచ్చే పీడలను తెలుసుకోవచ్చని అన్నారు.ప్రతి ఒక్కరూ భూసార పరీక్షలు చేసుకుని పలితాల ఆధారంగా చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చని తెలియజేయడం జరిగింది.ఎస్ ఆర్ కండ్రిక నందు చంద్రశేఖర్ రాజుకు సంబంధించిన పొలంలో కాలిఫ్లవర్,బంతి పంటల నందు చీడపీడలను పరిశీలించి తగు చర్యలను సలహాలను అందజేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెటర్నటీ డాక్టర్ విరీష, ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది మరియు మార్కెటింగ్ సిబ్బంది రైతు సేవా కేంద్రం వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.



## మెలకువలు పాటస్తే వ్యవసాయం లాభసాటి

చిట్వేలి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

రైతులు పంట సాగులో మెలకువలు పాటించి మరింత లాభాలను పొందాలని మండల ఏవో సందీప్, హెచ్ఓ ఆషియాలు తెలిపారు. బుధవారం కూటమి ప్రభుత్వం చేపట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని కె.ఎస్.అగ్రహారం, చింతలచెలక గ్రామాల్లో నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యాన పంటల సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఖర్చులను తగ్గించడం, అధిక దిగుబడులు సాధించడం సంబంధిత విషయాలపై రైతులతో అధికారులు ముఖాముఖిగా చర్చించారు. బొప్పాయి, మామిడి పంటాల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నూతన పద్ధతులను హెచ్ఓ రైతులకు వివరించారు. రైతులకు అవసరమైన విషయాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుత్తి నరసింహ, గ్రామ వ్యవసాయ అధికారి శ్రీరామ్ నాయక్, కల్యాణ్, వెటర్నరీ అసిస్టెంట్ బాల ఓబయ్య, రైతులు పాల్గొన్నారు.



## ఎన్‌సీసీ శిక్షణలో చిట్వేలి విద్యార్థుల ప్రతిభ

చిట్వేలి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

చిట్వేలి ఉన్నత పాఠశాల విద్యార్థులు 30వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ కడప ఆధ్వర్యంలో జరిగిన కంబైన్ వార్షిక శిక్షణ శిబిరంలో బంగారు పతకాలను సాధించినట్లు ఉప హెచ్ ఎం ఏబీఎన్ ప్రసాద్, ఎన్‌సీసీ అధికారి పసుపుల రాజశేఖర్‌లు తెలిపారు. ఉమ్మడి కడప, నెల్లూరు, తిరుపతి, సత్యసాయి జిల్లాల నుంచి పాల్గొన్న విద్యార్థులలో ఫైరింగ్‌లో సాయి కిరణ్, డ్రిల్‌లో రమ్య, మరియు కీర్తి, నవ్వులు ఆటల పోటీలలో బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. ఎన్‌సీసీతో విద్యార్థుల్లో మరింతగా క్రమశిక్షణ చేకూరుతుందని వారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ అధ్యక్షులు శివశంకర్ రాజు, ఉపాధ్యాయులు దుర్గరాజు, చంద్రయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లకు లైసెన్సులు తప్పనిసరి

కలికిరి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు లైసెన్సులు ఉండాలని అలాగే ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించాలని కలికిరి సీఐ రెడ్డి శేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం అక్రమంగా ప్రయాణికులను అధిక లోడుతో తరలిస్తున్న ఆటోలపై సీఐ తన సిబ్బందితో విస్తృత దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆటోలు నడిపే డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. అదే విధంగా పరిమితికి మించి ప్రయాణికులను తరలించి ప్రమాదాలకు గురి చేస్తే వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆటోలు నడిపేటప్పుడు కచ్చితంగా డ్రైవరు యూనిఫాం ధరించాలన్నారు. వారి పక్కన ఇతర ప్రయాణికులను కూర్చోబెట్టుకోవద్దన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ మనోహర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మర్రికుంటపల్లెలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

కలికిరి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో బుధవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ ఆధ్వర్యంలో జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి చేసుకున్న తరుణంలో రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం కొనిదెల పవన్‌కళ్యాణ్‌లు ప్రజలకు అమలు చేస్తున్న పథకాల గురించి కరపత్రాల ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్లు అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటపతి, ఒంబాల రెడ్డయ్య, కొటాల చల్లయ్య, సీనియర్ నాయకులు చిన్న రెడ్డయ్య, శంకరయ్య, యువనాయకులు శ్రీనివాసులు, చెన్నభసవయ్య, శ్రీనివాసులు, పి.సుధాకర్, ఎ.వెంకటరమణ, సి.సురేష్, ఎ.కిరణ్‌కుమార్, వెంకటరమణ, కె.రఘు, వార్డు మెంబర్ శంకరయ్య, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, సచివాలయ సిబ్బంది, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగనన్న కాలనీకి దారేది

యర్రగుంట్ల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

గత ప్రభుత్వంలో పేదలకు ఇంటి కల పేరుతో నిర్మించబడిన కాలనీలకు చాలా వరకు తాత్కాలిక మట్టిదారులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటుచేసి ముగించారు. శాశ్వత రోడ్లు వేయలేదు. మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో గత మంగళవారం కురిసిన వర్షానికి తాత్కాలిక రోడ్డు అంతా నీరు చేరడంతో ఎవరు బయలకు రాలేని పరిస్థితి. తనకు తాత్కాలిక రోడ్లు కాకుండా శాశ్వతమైన రోడ్లు, వర్షపునీరు అటువైపుగా వెళ్లడానికి కల్వర్టులు నిర్మించాలని కాలనీవాసులు, ఎంపీడీసీ నవీన్‌కుమార్ అధికారులను కోరుతున్నారు.



## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

యర్రగుంట్ల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

యర్రగుంట్ల రైల్వే స్టేషన్‌లో రైలు కింద పడి వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే..యర్రగుంట్లలోని శ్రీరాముల పేటలోని రాజా గోపాల్ రెడ్డి(35)గా పోలీసులు గుర్తించారు. మృతుడు ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్నట్లు సమాచారం. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.



## నేటి యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

నేటి యువత నైపుణ్యాన్ని పెంపొందించుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ అధికారి మణికంఠ తెలిపారు. సోమవారం ప్రొద్దుటూరులోని స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఎక్స్పరిమెంట్ లెర్నింగ్ ప్రోగ్రాం యువతకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రతి ఒక్కరూ నైపుణ్యాలను పెంచుకోవాలని, అప్పుడే పటిష్ట భారత స్థాపన సాధ్యమవుతుందని తెలిపారు. ప్రధాని మోడి ఆశయాల సాధనలో భాగంగా మై బారత్ పోర్టల్‌లో యువతీ, యువకులు అందరు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ ఆనందబాబు, వికసిత ఫౌండేషన్ వ్యవస్థాపకు రాలు శూలం లక్ష్మీదేవి మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రొద్దుటూరులో వేగంగా బీజేపి సభ్యత్వ నమోదు

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి సంధర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతి బూతులో 100 మంది సభ్యత్వాలు నమోదు చేయాలని బిజెపి ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని ప్రారంభించామని బిజెపి నాయకులు తెలిపారు. అందులో భాగంగా బుధవారం 33, 34 వార్డులో ఆర్ట్స్ కాలేజీ నాలుగు రోడ్ల కూడలి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించామన్నారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషన్ రెడ్డి నివాళులు అర్పించి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి, కోశాధికారి సివి జయలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు వంకధార నరేంద్రరావు, మహిళా అధ్యక్షురాలు ఎన్.కుమారి, జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, కో కన్వీనర్ గౌరీ శంకర్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు చెన్నా మోహన్, బీజేవైఎం వరప్రసాద్ రెడ్డి, ప్రధానకార్యదర్శి పరమేశ్వరరావు, కార్యదర్శి శ్రీశ్రీ, బిజెపి సీనియర్ నాయకులు రవి, గురు ప్రసాద్, బాను ప్రకాష్ మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో వంద రోజులు పూర్తి చేసుకున్న చంద్రన్న ప్రభుత్వం

ఖాజీపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

వంద రోజులుగా మన రాష్ట్రంలో చంద్రన్న పాలన కొనసాగుతోందని ఇక మీదట కూడ మరింత సంక్షేమం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో మన రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని మండల టిడిపి నాయకులు రావులపల్లె ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. మంచి ప్రభుత్వం కార్యక్రమంలో బుధవారం మండల పరిధిలోని రావులపల్లె పంచాయతీలోని పాటిమీదపల్లె గ్రామంలో చేపట్టిన కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, నాయకులతో కరపత్రాలు ఇంటింటికి తిరిగి ప్రజలకు అందజేస్తూ ఈ వంద రోజుల్లో చంద్రన్న పరిపాలనలో రాష్ట్రం సాధించిన సంక్షేమ అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రావులపల్లె ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని వ్యక్తి రైలు నుంచి కింద పడి మృతి

ముద్దనూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలంలోని కొశినేపల్లె-కలమళ్ల రైల్వే మార్గంలో బుధవారం నాడు గుర్తు తెలియని వ్యక్తి రైలు నుంచి ప్రమాదవశాత్తు జారి పడటం వల్ల అక్కడిక్కడే మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ఇతని వివరాలు ఎవరికైనా తెలిస్తే యర్రగుంట్ల రైల్వే ఎస్ఐ 94406 27658, హెడ్ కానిస్టేబుల్ 96188 28824 అనే నంబర్లకు సంప్రదించాలని తెలిపారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని రైల్వే పోలీసులు తెలిపారు. మృతున్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై రైల్వే హెడ్ కానిస్టేబుల్ రాజారాం రెడ్డి కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

పులివెందుల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజరు శ్రీనివాసప్రసాద్ పేర్కొన్నారు. స్వచ్ఛతాహీసేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన వైఎస్‌విఎంఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం వలన బహుల ప్రయోజనాలు సిద్ధిస్తాయన్నారు. ఈ సందర్భంగా పులివెందుల ఏపీజీబీ బ్రాంచ్ కార్యాలయంలో ఇరువురు పారిశుధ్య వమిళా కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటగణేష్, సీనియర్ మేనేజరు రాజేష్, అసిస్టెంట్ మేనేజర్లు ప్రసాద్, కిరణ్‌కుమార్, ఉమామహేశ్వరి, రోహిణికుమారి, ఫీల్డ్ ఆఫీసర్లు కిషోర్ కుమార్‌రెడ్డి, శశిధర్, క్యాషియర్లు జ్యోతి, వెంకట చలపతి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.





## నిర్మాణ సంస్థలు అక్రమంగా తరలిస్తున్న మట్టి రవాణాను అడ్డుకోండి

పులివెందుల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :

పులివెందుల నియోజకవర్గంలోని పులివెందుల, వేముల, వేంపల్లె మండలాల్లో పలు నిర్మాణ సంస్థలు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మట్టి రవాణాకు అడ్డుకట్ట వేయాలని పులివెందుల రెవెన్యూ డివిజన్ అధికారికి పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి బుధవారం వినతిపత్రం అందించారు. ఈ రహదారి వలన ఈ ప్రాంత రూపురేఖలు మారతాయన్నది వాస్తవం అన్నారు. కావున అక్రమంగా మట్టి, గ్రావెల్, రాయిని తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే వాటిని ఆపివేయాలని కోరారు.

## చిన్నపాటి వర్షాలకే నెమ్మెక్కుతున్న గోడలు

వేంపల్లె, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :

వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ పాలనలో కోట్లాది రూపాయలతో నిర్మించిన బాలుర పాఠశాల భవనాలు చిన్నపాటి వర్షానికే గోడలు అన్నీ నెమ్మెక్కుతున్నట్లు దేవస్థానం మాజీ ఛైర్మన్ టీడీపీ నేత సింగారెడ్డి జయచంద్రారెడ్డి ఆరోపించారు. బుధవారం నెమ్మెక్కిన బాలుర పాఠశాల భవనాలను టీడీపీ నేతలు జయచంద్రారెడ్డి, రెడ్డికిషోర్, సాయిరెడ్డి, ప్రసాద్‌లు పరిశీలించారు. అలాగే తాగునీటికి చెందిన వాటర్‌ప్లాంటును కూడా పరిశీలించి హెచ్ఎం శివమునెమ్మను తాగునీటిపై అడిగి తెలుసుకున్నారు. పనిచేయని వాటర్‌ప్లాంట్‌ను మెకానిక్‌ను పిలిపించి చెక్ చేయించారు. నామమాత్రంగా పనులు చేయడం వలన పాఠశాల భవనాలు నెర్రెలు వచ్చాయన్నారు. పేరుకే పాఠశాల నిర్మాంచారని, చాలా సమస్య ఉన్నట్లు తెలిపారు.



## కరువు మండలంగా గుర్తించాలి : టిడిపి నాయకులు

వీరబల్లి, సెప్టంబర్25,ప్రభాతవవార్త :

మండలాన్ని కరువు మండలంగా గుర్తించాలని టిడిపి నాయకులు అమరేశ్వర్ రాజు, భాస్కర్, తుమ్మల రమేష్ బాబు లు తెలిపారు. బుధవారం వారు మండల కేంద్రంలోని గడికోట బస్టాండు వద్ద ప్రభాతవవార్తతో మాట్లాడుతూ వీరబల్లి మండలం చాలా వెనుకబడిన ప్రాంతం అని తెలిపారు. ముఖ్యంగా మండలంలోని ప్రజలు ఎక్కువగా మామిడి పంటపై ఆధారపడి జీవిస్తున్నారని అవి కూడా గత రెండు సంవత్సరాలుగా నష్టాలబాటన పడి రైతులు నష్టపోయారని తెలిపారు. మామిడి చెట్లు ఎండిపోయి మామిడి రైతులు నష్టపోయారని వారు ఆవేధన వ్యక్తం చేశారు. మండలానికి సాగు నీరు లేక పొలాలన్నీ బీడు భూములుగా ఉన్నాయన్నారు. ఎటు చూసినా కరువు తాండవమిస్తుందన్నారు. కనీసం కరువు మండలంగా గుర్తిస్తే ప్రజలకు కొంతలో కొంతైనా న్యాయం చేసిన వాళ్లమౌతామని వారు తెలలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## మా భూమి మాకు ఇప్పించండి : దళితుల ఆవేధన

వీరబల్లి, సెప్టంబర్25,ప్రభాతవవార్త :

మండలంలోని సానిపాయ పంచాయితీ జింక హరిజనవాడకు చెందిన 10 మంది దళితులు మాభూమి మాకు ఇప్పించండి అని బుధవారం తాహశీల్దార్ శ్రావణిని, ఎస్ఐ మోహన్ నాయక్‌లను వేడుకున్నారు. వారు ఇచ్చిన అర్జీ మేరకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వారి నివాస ప్రాంతానికి కూత వేటు దూరంలో 10 ఎకరాల ఖాళీ స్థలంలో 10 మంది దళితులు యంత్రాలు పెట్టి ముళ్లపొదలు తొలగించి సాగుకు సిద్ధం చేసుకున్నారు. అప్పటి తాహశాల్దారు ఆ స్థలాన్ని పరిశీలించి వారికే చేసుకోమని తెలియజేశారని, ఆ స్థలంలో మామిడి మెక్కలు నాటారన్నారు. కానీ ఆ ఖాళీ స్థలానికి ఆనుకొని ఉన్న స్థల యజమానులు కుమ్మరి గంగయ్య, బాలయ్య, పాపయ్య మా స్థలం పక్కన ఉన్న పొరంబోకు మాకు వస్తుంది మీ కెందుకు ఇస్తాం అని దౌర్యన్యంగా మామిడి మెక్కలు పీకించేశాడని, అప్పటి నుండి ఆ స్థలం ఆక్రమించి మమ్ములను ఆ స్థలం మీదకు రానీయడం లేదు. కావునా మా భూమి మాకు ఇప్పించాల్సిందిగా వారు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంమలో ఎల్లమ్మ, నాగులమ్మ, భాగ్యమ్మ, సూర్యకాంత, వెంకటేశ్వరి, గంగాదేవి, నాగేశ్వరి, కలావతి, నాగమ్మలు పాల్గొన్నారు.



## సృజనాత్మకతను వెలికి తేసేందుకే ప్రతిభ పరీక్షలు

వీరబల్లి, సెప్టంబర్25,ప్రభాతవవార్త :

విధ్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు డి.వి.యస్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరబల్లిలో జనవిజ్ఞాన వేధిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ బెస్ట్ ప్రశ్నా పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుదూ సమకాలిన సమాజంలో సంఘటలను మూడనమ్మకాలను, విధ్యార్థుల యెక్క సాధారణ, పరిజ్ఞానాన్ని పరిశీలించేందుకు ఈ ప్రతిభ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంమలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## విభిన్న ప్రతిభావంతులకు పరికరాల కొరకు పరిశీలన

వీరబల్లి, సెప్టంబర్25,ప్రభాతవవార్త :

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విభిన్న ప్రతిభావంతులకు పరికరాల కొరకు శిభిరాన్ని ఏర్పాటు చేశారు. వివిధ రకాలైనటువంటి విభిన్న ప్రతిభావంతుల వారి పరికరాలు ఇవ్వడానికి సంబంధించిన పత్రాలను పరిశీలించడం జరిగింది. 65 హాజరైనట్లు ఐఈఆర్‌టి ఉపాధ్యాయుడు రామాంజులు రెడ్డి తెలిపారు. ఈ శిబిరాన్ని జిల్లా ఐఈఆర్‌టి జనార్ధన్ పరిశించారు. ఈ పరికరాలను ఆలింకో సంస్థ వారు వికలత్వాన్ని నిర్ధారించి వారికి ఉపకరణాలను ఇవ్వడానికి గుర్తించడం జరిగింది. వీరికి డిజిబుల్ కార్యాలయంలో ఈ ఉపకరణాలను అందజేయడం జరుగుతుందని జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలింకో సంస్థ సూపరిండెంట్ అనిల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉత్తర్వు 117ను రద్దు చేయాలి

- ఎన్టీఏ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు

గాలివీడు, సెప్టెంబర్ 25(ప్రభాతవార్త):

ప్రాథమిక విద్యావ్యవస్థ కనుమరుగయ్యేలా గత ప్రభుత్వం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 117ను రద్దు చేయాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్టీఏ) రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలో ఎన్‌టీఏ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రాథమిక విద్యా వ్యవస్థను నిర్వీర్యం అయ్యేలా విడుదల చేసిన ప్రభుత్వ ఉత్తర్వు 117ను ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే రద్దు చేయాలని, తదనుగుణంగా రాష్ట్రంలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టడానికి అవకాశం కలుగుతుందన్నారు. గత రెండు సంవత్సరాలుగా పాఠశాలలకు విడుదల కానీ పాఠశాల గ్రాంట్లు, టీచర్ గ్రాంట్లు, స్కూల్ కాంప్లెక్స్ గ్రాంట్లను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీఏ నాయకులు రమేష్, సివి రమణ, శ్రీరాములునాయక్, మండ్ల శ్రీనివాసులు, జనార్ధన్‌రాజు, వెంకటయ్య, రమణయ్య, శ్రీనివాసులు, వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మలగిరి కాలనీని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి

సిద్దవటం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

సిద్దవటం మండలం బొగ్గిడివారిపల్లె గ్రామ పంచాయతీ నిర్మలగిరి కాలనీ ప్లే గ్రౌండ్‌లో మంగళవారం ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో ఆ ప్రాంతాన్ని కడప డీఎంహెచ్‌వో నాగరాజు, జిల్లా మలేరియా అధికారి డా.మనోరమ, అడిషనల్ డీఎంహెచ్‌వో ఉమామహేశ్వరరావు, ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డా.శివకుమార్, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు, వైద్య సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇద్దరు చిన్నారులు మృతిపై చుట్టుపక్కల ప్రాంతాల వారిని విచారించి వివరాలు సేకరించారు.

## లంకమల్ల అటవీ ప్రాంతంలో కూంబింగ్

సిద్దవటం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

సిద్దవటం మండలం లంకమల్ల అభయారణ్యంలో బుధవారం అటవీ క్షేత్ర అధికారి కళావతి ఆధ్వర్యంలో గొల్లపల్లి బీట్‌లో సమస్యాత్మక ప్రదేశాల్లో కూంబింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి మాట్లాడుతూ కొండ సంపద కొల్లగొట్టే వారిపై ఆచూకీ కోసం కూంబింగ్ అనువణువునా నిర్వహించామని మరికొన్ని రోజులు సిద్దవటం అటవీ ప్రాంతంలో కొన్ని అనుమానితుల ప్రదేశాల్లో కూంబింగ్ నిర్వహిస్తామని ఆమె తెలిపారు. అటవీ ప్రాంతంలో చెట్లను ఎవరూ కొట్టకూడదని రాత్రివేళల్లో కూడా కొన్ని ప్రదేశాల్లో నిఘా ఉంచామన్నారు. పాత నేరస్థుల కదలికలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, రోళ్లబోటు ఎఫ్‌బీవో బేస్‌క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్ళపల్లె నియోజకవర్గంలో పారిశ్రామికవాడ ఏర్పాటుకు కృషి

కురబలకోట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

వెనుకబడిన తంబళ్లపల్లె నియోజకవర్గంలో నిరుద్యోగ యువత జీవన ఉపాధి కల్పనకు పారిశ్రామికవాడ ఏర్పాటుకు కృషిచేస్తానని తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి నాయకులు దాసరిపల్లె జయచంద్రారెడ్డి అన్నారు. బుధవారం కురబలకోట మండలం నందిరెడ్డిగారిపల్లెలో మా మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో భూదందాలు, ఇసుకమాఫియా, యువతను డ్రగ్స్ ముఠాగా, ఇతర వర్గాలను అణచివేతకు గురిచేశారని ఆయన ఆరోపించారు. మామంచి ప్రభుత్వం పట్ల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఆర్ధికస్థితి సంక్షోభంలో ఉన్నప్పటికి వందరోజుల పాలనలో అన్న క్యాంటిన్లు, మెగా డిఎస్‌సి, పించన్లు పెంపు, రైతులకు ధాన్యం నిధులు, ల్యాండ్ రెవెన్యూ యాక్టు రద్దు, వరద బాదితులను ఆదుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కోకన్వీనర్ సీడ్ మల్లి, తెలుగుయువత అధ్యక్షులు శ్రీనాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు ప్రసాద్ స్వామి, మండల కన్వీనర్ వైజి.సురేంద్ర, పార్లమెంటరీ నియోజకవర్గ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్, రాఘవరెడ్డి, బాలక్రిష్ణ, గుత్తికొండ త్యాగరాజు, ముస్కిన్‌వలి, సదాశివ, తిమ్మరాయుడు, శివనారాయణ, అధికారులు హరిహరనారాయణ, తపశ్వని, వెంకటరెడ్డి, వెంకటేష్, నీరజ పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న దృశ్యం

# క్రీడలను ప్రోత్సహించాలి : జయచంద్రారెడ్డి



మెడల్స్‌ను బహుకరించిన దృశ్యం

**కురబలకోట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**

విద్యతో పాటు ఆటల పోటీల్లో కూడా విద్యార్థులు రాణించాలని తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి నాయకులు దాసరిపల్లె జయచంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కురబలకోట జడ్పిహైస్కూల్‌లో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు మెడల్స్‌ను బహుకరించారు. నియోజకవర్గ స్థాయిలో క్రీడల్లో రాణించిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, బహుమతులు రూ.50వేలు, రూ.25వేలను ప్రతిఏటా ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జిల్లా స్థాయిలో రాణించి పాఠశాల ప్రతిష్టలను నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జంగా రాఘవరెడ్డి, వైజి.సురేంద్ర, మోహన్‌రెడ్డి, అయూబ్, సదాశివ, స్కూల్ కమిటీ ఛైర్మెన్ కె.రఫి, హెచ్‌ఎం, పిఈటిలు పాల్గొన్నారు.

# భూమి సారవంతంగా ఉంటేనే అధిక దిగుబడి : ఏడి

**మదనపల్లె, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**



పొలం పిలుస్తోందిలో రైతులు, అధికారులు

భూములు సారవంతంగా ఉంటేనే అధిక దిగుబడి ఇస్తుందని వ్యవసాయ అధికారి నాగప్రసాద్ తెలిపారు. బుధవారం రూరల్ మండలంలోని కోళ్ళబైలు గ్రామం మేకలవారిపల్లె, పొన్నూటిపాలెం గ్రామం పనసమాకులపల్లెలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు శివశంకర్, వ్యవసాయ అధికారి నాగప్రసాద్‌లు మాట్లాడుతూ రైతులు జీవసంబంధిత ఎరువులు ఆవశ్యకతను రైతులకు జీవసంబంధమైన విలువైన పాస్ఫో బ్యాక్టీరియం ఆజోస్పైరిలియం, రైజోబియం వంటి ఎరువులను చల్లినట్లయితే భూమి సారవంతంగా ఉంటుందన్నారు. వ్యవసాయ సాగులో అధిక దిగుబడులు ఇస్తుందన్నారు. భూ సార పరీక్షలను బట్టి ఎరువులను వాడుకొన్నట్ల అయితే ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుందన్నారు. పశుసంవర్ధక అధికారి ప్రసాద్‌రెడ్డి, పట్టుపరిశ్రమ అదికారి రసూల్, వ్యవసాయ సహాయకులు శేఖర్, విజయకుమారిలు మాట్లాడుతూ పాడిపశువుల్లో వచ్చే వ్యాధి నివారణకు ముఖ్యంగా పొదుపు వాపు, గాలికుంట వ్యాధి నివారణ చర్యలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# శాస్త్ర, సాంకేతిక రంగంలో విధ్యార్ధులు ఎదగాలి-ఎంఈఓ

**ముద్దనూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**



శాస్త్ర, సాంకేతిక రంగంలో విద్యార్థులు ఎదగాలని ముద్దనూరు ఎంఈఓ సుబ్బారావు అన్నారు. బుధవారం నాడు ముద్దనూరు బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాణ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్సు సంబరాలకు సంబంధించిన పరీక్షను నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ సైన్స్‌లో మంచి ప్రతిభ చూపాలని అదేవిధంగా ఉన్నత విద్య మరియు క్రమశిక్షణ పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 8, 9, 10 తరగతికి చెందిన విద్యార్థులు 100మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం రాజబాబు, ఉపాధ్యాయులు మాబు, పద్మనాభ రెడ్డి, ప్రతాపరెడ్డి, కుంబా భాస్కర్, అన్వర్ బాషా, నరసింహ, ధర్మకుమార్, కోన రంగయ్య, ప్రసాదు, విధ్యార్ధిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సుంకేసుల, తిప్పలూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది

**యర్రగుంట్ల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని సుంకేసుల, తిప్పలూరు గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి కమళా పురం వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి, వెటర్నరీ డాక్టర్ జ్యోతి ముఖ్య అతిధులుగా పాల్గొని రైతులకు పలు సూచనలు, సలహాలు తెలిపారు. అందులో భాగంగా శనగ పంట సాగు చేసే రైతులు 1.5 ఎంఎల్ టెబుకొనజోల్ అనే మందుతో కొన్సోజోల్ అనే మందుతో ఒక కిలో విత్తనానికి విత్తన శుద్ధి చేసి విత్తుకుంటే చిలింద్రాల ద్వారా వచ్చే అనేక రకమైన తెగుళ్లను వేరు కుళ్లు, మొదలు కుళ్లు, కాండం కుళ్లు, తెగుళ్లను నివారించవచ్చునని తెలిపారు. వెటర్నరీ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ మినీ గోకులాలు మండలానికి 25మంజూరు అయ్యాయని, ఆసక్తి గల రైతులు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ సహాయకులు శివయ్య, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషకాహార మాసోత్సవాలు

**ఖాజీపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని సుంకేసుల సెక్టార్‌లోని త్రిపురవరం సచివాలయం పరిధి అంగన్వాడి కేంద్రంలో పోషకఆహార మాసోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీదేవి హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఐసీడీఎస్ సిడిపిఓ శ్రీదేవి మాట్లాడుతూ గర్భిణీలు పోషక ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆహారం ప్రాముఖ్యత గురించి అంగన్వాడి సెక్టార్ పరిధిలోని తల్లులకు క్షున్నంగా వివరించాలని అంగన్వాడి కార్యకర్తలను సూచించారు. అలాగే ఆహారం తీసుకునేటప్పుడు ఆహారంలో ప్రోటీన్స్, మినరల్ విటమిన్స్ కలిగిన ఆహారం తీసుకోవాలని తల్లులకు వివరించాలని తెలిపారు. చిన్న పిల్లల తల్లులకు గర్భవతులకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు రమాదేవి, భారతి, శ్రీదేవి, ఏఎన్‌ఎం చెన్నమ్మ, మహిళా పోలీస్ పావణి, గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.

# పోలా వెంకట రెడ్డి వైద్య శిబిరంలో 116 మందికి కంటి ఆపరేషన్లు

**రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**



స్థానిక కాకతీయ కాలేజిలో దివంగత రాజంపేట మాజీ సర్పంచ్ పోలా వెంకటరెడ్డి శత జయంతి సంధర్భంగా శంకర్ నేత్రాలయ, పోలా కాకతీయ విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 116 మందికి శస్త్ర చికిత్సలు చేశారు. మొత్తం 571 మందికి సేవలు అందించారు. గత రెండు రోజులుగా రాజంపేట పరిసర ప్రాంతాల ప్రజలు నేత్ర వైద్య శిబిరంలో భారీగా పాల్గొన్నారు. మంగళవారం ఆపరేషన్లు ప్రారంభించారు. మొదటి రోజే 23మందికి శంకర్ నేత్రాలయ వైద్యులు ఆపరేషన్లు చేశారు. మొత్తం 116మందికి ఇక్కడే మొబైల్ యూనిట్‌లో ఆపరేషన్లు జరుగుతున్నట్లు మున్సిపల్ చైర్మెన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, కౌన్సిలర్ పోలా వెంకటరమణారెడ్డిలు తెలిపారు. మరో 103మందికి ఇంకా మంచి వైద్యం అందించేందుకు చెన్నై శంకర్ నేత్రాలయ వైద్య శాలకు పంపిస్తున్నట్లు తెలిపారు. శిబిరాన్ని ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాధ్ రెడ్డి పరిశీలించి ఆపరేషన్ చేసుకున్న వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సాయి వైభవ్ రెడ్డి, పోలా ధీరజ్ రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ మర్రి రవి, సుబ్బరాజు, పి.విశ్వనాధ్ రెడ్డి, మాజీ డిసిఎంహెచ్ చైర్మెన్ దండు గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పాలన టీడీపీతోనే సాధ్యం

**బ్రహ్మంగారిమఠం, సెప్టెంబర్ 25(ప్రభాతవార్త):**



మండలంలోని మల్లెపల్లెలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజా సంక్షేమ పాలన టీడీపీతోనే సాధ్యమని మండల టీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చెన్నుపల్లె సుబ్బారెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అండగా మెగా డిఎస్సీ, ధాన్యం కొనుగోలు, బకాయిలు చెల్లించి, అన్నదాతను ఆదుకున్న ప్రభుత్వం, స్థానిక సంస్థలకు 1452కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశాం. ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్న ల్యాండ్ టైటిలింగ్‌యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తున్నాం. విజయవాడలో వరద విలయతాండవం చేస్తున్న సమయంలో బస్సులోనే ఉండి నిద్రాహారా లు మాని ఆంధ్ర రాష్ట్ర ప్రజలను తండ్రిగా కాపాడుతున్న మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నా రు. సీనియర్ నాయకులు ముదుమాల పోలిరెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో పెన్షన్‌ను సంవ త్సరానికి రూ.250లు పెంచి నాలుగు సంవత్సరాలకు 1000చేసిందని, మన టీడీపీ ప్రభుత్వం ఒక్కసా రే వెయ్యి పెంచి రూ.4వేలు పెన్షన్ పంపిణీ చేస్తున్న ప్రభుత్వం టీడీపీ అన్నారు. ప్రతి నెలా 1వ తేదిన జీతాలు ఇస్తున్నామని, పేదలకోసం రాష్ట్రవ్యాప్తంగా కేవలం రూ.5లతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటి న్లను ప్రారంభిస్తున్నామని, వీటితోపాటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని త్వరలో ప్రారంభించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంగమునిరెడ్డి, మల్లెపల్లె సర్పంచ్ భర్త చిల మల నారాయణ యల్లటూరు సాంబశివారెడ్డి, మేకల సుధాకర్‌యాదవ్, పూజ శివయ్య యాదవ్, చెంచ య్యగారిపల్లె నారాయణ, మల్లెపల్లె పోతులూరు, ఆరోగ్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది, మల్లెపల్లె గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు - మంత్రి

**చిన్నమండెం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**



నియోజకవర్గంలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని, వీటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో పేదల భూములన్నీ కొంతమంది బడా నాయకులు ఆక్రమించుకున్నారని, తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు పంచిపెట్టడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె రాయచోటి, రాజంపేట నియోజకవర్గాలలో భూ ఆక్రమణలు ఎక్కువగా జరిగాయని, వీటిపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ఎవరు కూడా భూ సమస్యలతో బాధపడకూడదని భూ బాధితుల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు. సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

# సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్న కూటమి ప్రభుత్వం

**నందలూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో దుష్టపాలన పోయి, ప్రజా పాలన కొనసాగుతుందని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. నందలూరు మండలం, నూకినేనిపల్లి గ్రామపంచాయతీ, పరిధిలో నిర్వహించిన మంచి ప్రభుత్వం, ప్రజా దర్బార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు గారు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం " అని నిరూపించుకుంటున్నారు "అవ్వతాతల పెన్షన్ 4000,వికలాంగుల పెన్షన్ 6000 లక్షలాది మంది పేదల ఆకలి తీర్చి అన్న క్యాంటీన్లు యువత భవిష్యత్తుకు మెగా డీఎస్సీ,ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ యాక్ట్ రద్దు వరద బాధితులనను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు కొనసాగుతున్నారు. పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సమస్య ఉన్న వాటిని పరిష్కరించేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు దక్కేలా చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం గ్రామ ప్రజల దగ్గర నుంచి వినతి పత్రాలు తీసుకొని, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని చెప్పారు.అలాగే వెలుగు సిబ్బందికి కూటా హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పారదర్శక పాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



**రామసముద్రం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**

మండలంలోని ఆర్ నడింపల్లి గ్రామంలో బుధవారం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో జరిగిన గ్రామ సభకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేను గ్రామ పంచాయితీ నాయకులు మండల నాయకులు,కూటమి నాయకులు గజమాలతో స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి వందరోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకొక్కటిగా అమలు చేశారన్నారు. పెంచిన పించన్లు, డిఎస్సి, ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు వంటి పథకాలు పెట్టిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు పాల్గొన్నారు.

# పిల్లలు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి - ప్రిన్సిపాల్ బాలక్రిష్ణమూర్తి

**మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం పేరంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రిన్సిపాల్ గోపతి బాలక్రిష్ణమూర్తి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొబైల్స్‌కు దూరంగా ఉండాలని ఎప్పటికప్పుడు పుస్తకపఠనం చేయాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు నడవడికపై దృషి సారించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడాలని సూచించారు. అధ్యాపకురాలు శివపార్వతి మాట్లాడుతూనన విద్యార్థినులు తల్లిదండ్రులు ప్రతిరోజూ బాధ్యతాయుతంగా మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామం ఆఫీసర్ పేగు రెడ్డెప్పరెడ్డి, శ్రీనివాసులు, విద్యార్థినులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంతర్‌రాష్ట్ర కరాటే పోటీల్లో ఇంటర్‌నేషనల్ ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**




కరాటే విద్యార్థులు

ఆదివారం కర్నూల్‌లోని పుష్పరాజ్ ఫంక్షన్‌హాలులో జరిగిన అంతర్‌రాష్ట్ర కరాటే పోటీలలో మదనపల్లె ఇంటర్‌నేషనల్ ఢిల్లీ పబ్లిక్‌స్కూల్‌కు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల సెన్సార్ జగదీష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో కటా, కుమితి రెండు విభాగంలో స్కూల్ విద్యార్థులు 15బంగారు పతకాలు, 10 రజత పతకాలు, 11 కాంస్య పతకాలు సాదించినట్లు స్కూల్ యాజమాన్యం ఛైర్మెన్ అమృత ప్రసాద్, డైరెక్టర్ శ్రీదేవి, ప్రిన్సిపాల్ షహనాజ్ గెలుపొందిన విద్యార్థులను కరాటే మాస్టర్ డాక్టర్ సదాశివ అభినందించడం జరిగింది.

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడండి : జిల్లా వైద్యాధికారి

**వీరబల్లి, సెప్టంబర్25, ప్రభాతవవార్త :**



వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారి ఎన్ కొండయ్య తెలిపారు. బుధవారం ఆయన ఆకస్మికంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ పేషంట్లతో మాట్లాడారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ప్రస్తుతం డాక్టర్లు సమ్మెలో ఉన్నందున వైద్యం నిమిత్తం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి వైద్యం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమమంలో సీహెచ్ఓ సుధాకర్, యుడిసి సుజిత్, ల్యాబ్ టెక్నీషియన్ కల్పన, పార్యసిస్టు క్రిష్ణయ్య, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

# తమ సమస్యలు తీర్చాలంటూ సిపిఐ వినతి

**పెనగలూరు, సెప్టంబర్ 24, ప్రభాతవవార్త :**



ప్రభుత్వం ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు చేపట్టిన ఇది మన ప్రభుత్వం కార్యక్రమంలో తమ మండల సమస్యలు తీర్చాలని సిపిఐ మండల కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ అభ్యర్థన పత్రాన్ని ఎమ్మెల్యే అవర శ్రీదర్, టిడిపి ఇన్‌చార్జి ముక్కా రూపానంద రెడ్డిలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని ప్రజల సమస్యలు తీర్చాలని తెలియజేశారు. ముఖ్యంగా భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంమలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వీరి లక్ష్మీ నారాయణ, కార్యవర్గ సభ్యుడు రేవూరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లలకు నగదు బహుకరణ

**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పర్వత రెడ్డి గారి పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగులో 25 పద్యాలు అనర్గళంగా చదివి రాసిన ఉత్తమ విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను ఇన్చార్జ్ హెడ్మాస్టర్ రామాంజనేయులు తన సొంత నిధులతో మొదటి బహుమతి ఆర్.రూప్ 2016,ద్వితీయ బహుమతి శర్వాన 1016, ద్వితీయ బహుమతి దివ్య 516 రూపాయలు అందజేశారు.అనంతరం ఇన్చార్జి హెడ్మాస్టర్ రామాంజనేయులు మాట్లాడుతూ పిల్లలోని సామర్థ్యాన్ని వెలికి తీసేందుకు ఇలా ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హెచ్ శ్రీనివాసులు, సాయి చరణ్ యాదవ్, రవి శంకర్, స్కూల్ కమిటీ చేర్మెన్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవాకేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**గాలివీడు, సెప్టెంబర్ 25(ప్రభాతవార్త):**



గాలివీడు మండలంలోని ఎగువ గొట్టివీడు గ్రామంలో ఉదయం, గాలివీడు-1 రైతు సేవా కేంద్రంలో మధ్యాహ్నం పొలం పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి మురళీధర్, ఏఈఓ మనీ, హార్టికల్చర్ అసిస్టెంట్ కదిరినాయుడు, రెడ్డిమల్లిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగువగొట్టివీడు రైతాంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ప్రతి మంగళ, బుధవారాలలో మండలంలో రోజుకు రెండు రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులకు పొలంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ సిబ్బంది అందరూ కలిసి రైతులకు వ్యవసాయంలో సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి వివంచారు. ఈ కార్యక్రమంలో రైతులు వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు.

# దేవాలయాల నిర్మాణానికి సహకరిస్తా

**:టీడీపీ యువనేత రితేష్**

**పోరుమామిళ్లరూరల్, సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త):**



దేవాలయాల నిర్మాణానికి తనవంతు సహకరిస్తానని బద్వేలు తాలూకా టీడీపీ ఇన్‌చార్జి రితేష్‌రెడ్డి పేర్కొన్నారు. పోరుమామిళ్లలో జరిగిన బండినర్వ దేవాలయ ప్రదేశంలో నిర్వహించిన సమావేశానికి రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ దేశాలయాల నిర్మాణం హర్షనీయని తన వంతు గా లక్ష రూపాయల నిధిని ప్రకటించడం జరిగిందని, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రోశన్న దేవాలయాల నిర్మాణం హర్షనీయమన్నారు. అనంతరం రితేష్‌రెడ్డి మాట్లాడుతూ తన తాతగారైన దివంగత మంత్రి బిజివేముల వీరారెడ్డి బద్వేలు తాలూకాను ఎంతగానో అభివృది చేసి ఇక్కడ ప్రజలకు చిరస్మరణీయుడయ్యారని ఇప్పుడు ఈ ప్రదేశం అభివృద్ధి చేయడానికి నాకు అవకాశం వచ్చినందుకు అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ ప్రదేశం దేవాలయాల నిర్మాణానికి ఎంతో అనుకూలంగా ఉందని బండి నరవ దేవాలయాల అభివద్ధికి ఎండోమెంట్ ద్వారా పెద్ద ఎత్తున ధార్మిక కార్యక్రమాలు నిర్వహించేలా నిర్మాణాలు చేపట్టాలని కమిటి వారికి సూచించారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మతో మాట్లాడి నిధులను అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి గౌరవాధ్యక్షులు రామలక్ష్మిరెడ్డి అధ్యక్షులు గురివిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నూనె శ్రీనివాసులు, కమిటి సభ్యులు , అభివృద్ధి మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వార్త

రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

| అన్నమయ్య జిల్లా | కడప జిల్లా |
| --- | --- |
| వాయల్పాడు, | ప్రొద్దుటూరుక్రైం, |
| బి.కొత్తకోట, | ప్రొద్దుటూరు రూరల్, |
| తంబళ్లపల్లె, | మైలవరం, |
| మొలకలచెరువు | మైదుకూరు రూరల్, |

మీ పూర్తి బయోడేటాతో 27వ తేది శుక్రవారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086